క్లుప్తంగా

లేబర్ ఆఫీసర్లకు సన్మానం



లేబర్ ఆఫీసర్లు రఫీ, నజీర్‌ను సన్మానిస్తున్న బిల్డింగ్ అసోసియేషన్ ప్రతినిధులు

సిరిసిల్లటౌన్: జిల్లా ఏసీఎల్‌గా పనిచేసిన మహ్మద్ రఫీ, కొత్తగా విధుల్లో చేరిన నజీర్ అహ్మద్‌ను శనివారం బిల్డింగ్ వాల్‌పెయింటర్స్ అసోసియేషన్, న్యాక్ సంస్థ ప్రతినిధులు సన్మానించారు. అసోసియేషన్ అధ్యక్షుడు సంకినేని శ్రీనివాస్, ఆంకారపు సుధాకర్, అవదూత శ్రీహరి, దిలీప్, న్యాక్ సెంటర్ ఇన్‌చార్జి వేముల గంగాధర్, కూర లావణ్య, శ్రీధర్ పాల్గొన్నారు.

స్థలదాతకు సత్కారం



స్థలదాత రవిని సన్మానిస్తున్న తహసీల్దార్ జావేద్ హైమద్, ఎస్సై శ్రీకాంత్‌గౌడ్

తంగళ్లపల్లి: ఇల్లంతకుంట మండలం రేపాక పాఠశాల ప్రహరీ నిర్మాణానికి స్థలం ఇచ్చిన దాత పోతుగంటి రవిని శనివారం తహసీల్దార్ జావేద్ హైమద్, ఎస్సై శ్రీకాంత్‌గౌడ్ సన్మానించారు. హెచ్‌ఎం రేవతి, మాజీ ఎంపీటీసీ సుమలత మల్లేశం, ఆర్‌ఐ షఫీ, నాయకులు దయాసాగర్, మాదన్న, శ్రీనివాస్, స్కూల్ చైర్మన్ మీసాల లీల తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న మేనేజర్‌కు..



భూపేంద్రను సన్మానిస్తున్న సిబ్బంది, మహిళాసంఘాలు

వీర్నపల్లి: మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్‌గా పని చేసి బదిలీపై వెళ్తున్న భూపేంద్రను శనివారం కొత్త మేనేజర్ ఎం.ప్రేమ్‌నాథ్ ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులు, ప్రజాప్రతినిధులు, ఖాతాదారులు సన్మానించారు. ఏపీఎం నర్సయ్య, మహిళా సంఘ సీసీలు శ్యామల, కవిత, పద్మ, రాధ, శ్యామల, లలిత, క్యాషియర్ శ్రవణ్, ఫీల్డ్ ఆఫీసర్ రవివర్మ, షకీల్, బ్యాంకు మిత్ర లలిత, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సూపరింటెండెంట్‌కు వీడ్కోలు



వినోద్‌కుమార్‌ను సన్మానిస్తున్న ఎంపీడీవో శ్రీనివాసమూర్తి, సిబ్బంది

తంగళ్లపల్లి: ఇల్లంతకుంట మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న వినోద్‌కుమార్‌కు శనివారం వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో సిబ్బంది శాలువాతో సన్మానించారు.

ట్రిపుల్ ఐటీ సీటు సాధించిన విద్యార్థులకు సన్మానం

ముస్తాబాద్: విద్యార్థులు కష్టపడి ఉన్నత లక్ష్యం సాధించాలని మాజీ సర్పంచ్‌లు బద్ది కల్యాణి, మిర్యాల్‌కార్ శ్రీనివాస్, దమ్మ రవీందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఆవునూర్ జెడ్పీ స్కూల్‌లో చదివిన రొడ్డ చైతాలి, మచ్చ వర్షిణి ఇటీవల ట్రిపుల్‌ఐటీ కళాశాలలో సీట్లు సాధించగా శనివారం సన్మానించారు. హెచ్‌ఎం మద్ది కుంట లక్ష్మణ్, అంకని భాను, రవి, భాను, క్రాంతి, దేవదాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గంభీరావుపేట: మండలంలోని కొత్తపల్లి జెడ్పీ పాఠశాలలో పదో తరగతి చదివి ఇటీవల బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికైన శివలాస్య, ప్రహర్ష, సౌజన్య, జశ్వంత్, గీతిక, శివాణి, శశాంక్‌ను గ్రామస్తులు సత్కరించారు. పాఠశాల అభివృద్ధికి గ్రామస్తులు రూ. 5వేల ఆర్థిక తోడ్పాటునందించారు. నాయకులు అక్కపల్లి రాజనర్సింహారెడ్డి, వంగ సురేందర్‌రెడ్డి, హెచ్‌ఎం వెంకటరామారావు, ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఎస్సైని కలిసిన కాంగ్రెస్ నాయకులు



ఎస్సై గణేశ్‌తో కాంగ్రెస్ నాయకులు

ముస్తాబాద్: ముస్తాబాద్ ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన చింతం గణేశ్‌ను కాంగ్రెస్ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. శాంతి భద్రతల పరిరక్షణలో అందరూ సహకరించాలని ఎస్సై కోరారు. కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు గజ్జెల రాజు, ఆరుట్ల మహేశ్‌రెడ్డి, వుచ్చిడి బాల్‌రెడ్డి, విజయ్‌రెడ్డి, నరేశ్, మిడిదొడ్డి భాను, మహేందర్‌రెడ్డి, కొంరయ్య, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

- సిరిసిల్లలో మిలిటరీ, నాన్‌వెజ్ మెస్‌లకు ఆదరణ
- తెలంగాణ మాంసాహారానికి జనాలు ఫిదా
- తక్కువ రేట్లలో రుచికరమైన వంటకాలు

సిరిసిల్లటౌన్: యువతరం సరికొత్త ఆలోచనతో పుట్టుకొచ్చిన మాంసాహార నిలయాలు అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకుంటున్నాయి. తమ హోటల్స్‌లో సంప్రదాయ రుచులనే సరికొత్త రీతిలో అందిస్తూ కస్టమర్లను ఫిదా చేస్తున్నారు. ఆర్డర్ చేస్తే చాలు చికెన్, మటన్, ఫిష్, కౌజులు, కుందేలు ఇలా అన్ని వెరైటీల్లో క్షణాల్లో భోజనానికి సిద్ధంగా ఉంటున్నాయి. నగరాల తరహాలో సిరిసిల్ల పట్టణంలో సరికొత్త రుచులతో సందడి చేస్తున్న నాన్‌వెజ్ హోటల్స్‌పై సండే స్పెషల్ స్టోరీ.



ముక్క.. తిందాం ఎంచక్కా..

కార్పొరేట్ మిలిటరీ హోటల్స్

మాంసాహార భోజనాలను అందించే మిలిటరీ కార్పొరేట్ హోటల్స్ పట్టణ ప్రజలకు వెరైటీ రుచులను అందిస్తున్నాయి. రెస్టారెంట్లకు భిన్నంగా భగార, సాదారైస్‌లకు నాటుకోడి, చికెన్ ఫ్రై, కర్రీ, మటన్ ఫ్రై, కర్రీ, కౌజుపిట్టల కర్రీ, కుందేలు కూర, పాయాతో షేర్‌మల్ బ్రెడ్, లివర్, బ్రెయిన్, నల్ల, బోటి, తలకాయతో పాటు చేపల్లో కొర్రమీను పులుసు, రొయ్యల వేపుడు కూరలను అందిస్తున్నారు. ప్లేట్ రైస్‌కు తూకం పద్ధతిలో కోరిన నాన్‌వెజ్ కర్రీలు అందిస్తున్నారు. అల్పాహారానికి తందూరి, సాధారణ రోటీలను కోరిన కర్రీతో వడ్డిస్తున్నారు.

అదుర్స్.. నాన్‌వెజ్ మెస్

మాంసాహార భోజనప్రియుల కోసమే ప్రత్యేకంగా మెస్‌లు అదుర్స్ అనిపిస్తున్నాయి. ఒక్కో హోటల్‌లో 25 రకాల నాన్‌వెజ్ కర్రీస్‌తో కస్టమర్లకు కోరిన మాంసాహారాన్ని వడ్డిస్తున్నారు. పట్నంలో మాదిరిగా చికెన్, లెగ్, ఎగ్ దొన్నె బిర్యానీ ప్రత్యేకంగా అందిస్తున్నారు. చికెన్‌లో గోంగూర, నాటుకోడి, మటన్, తలకాయ, బోటీ, ప్రాన్స్, చేపలు, ఉల్వకాయ, బేజఫ్రై, లివర్, చికెన్ పకోడి, లెగ్ బర్డ్, బొమ్మిడాల కర్రీస్‌తో పాటు రొయ్యల పులుసును తూకం పద్ధతిలో వడ్డిస్తున్నారు. రాగి సంకటి, సాదారైస్, భగారా రైస్‌లకు పావుకిలో, అరకిలో, కిలో చొప్పున తూకం పద్ధతిలో కర్రీస్‌ను విక్రయించడం కస్టమర్లకు కలిసొస్తుంది.



అభిరుచుల్లో ఆతిథ్యం

సండే స్పెషల్

ఉపాధి వేటలో యువతరం నవ్యపథంలో ఆలోచనలు సత్ఫలితాలిస్తున్నాయి. ఇంటికి వచ్చే బంధువులు, స్నేహితులకు తగ్గ అభిరుచుల్లో నాన్‌వెజ్ కూరలతో పట్టణవాసులు ఆతిథ్యం అందిస్తున్నారు. డోర్‌డెలివరీ ఉండటంతో ఏ క్షణాన్నైనా ఇంటికి అతిథులు వస్తే ఆర్డర్‌పై తెప్పించుకుంటున్నారు. బిజీ లైఫ్ గడిపేవారు రెడీమేడ్ నాన్‌వెజ్ భోజనాలను ఆర్డర్ చేస్తున్నారు. మార్కెట్‌కు వెళ్లి మాంసం కొని, ఇంటికి తేవడం, వండటం, వార్చడం సమయాభావంతో కూడుకునేది కావడంతో ఆర్డరేస్తే క్షణాల్లో అందించే నాన్‌వెజ్ హోటల్స్‌ను పట్టణవాసులు ఆశ్రయిస్తున్నారు. నిర్వాహకులు సంప్రదాయ రుచుల్లోనే సరికొత్త ట్రెండుతో వ్యాపారం చేస్తూ ఉపాధి పొందుతున్నారు.

ఆకు ప్లేట్లలో..



సాధారణ హోటల్స్‌కు భిన్నంగా భగార అన్నంలోకి అన్ని రకాల తెలంగాణ మాంసాహార కర్రీలు అందిస్తున్నాం. మోదుగ విస్తరి ఆకుప్లేట్లలో వడ్డిస్తాం. కనీస విలువైన ఆర్డర్లపై డోర్ డెలివరీ సౌకర్యం ఉంది. మా హోటల్‌కు ఫ్యామిలీస్ ఎక్కువగా వస్తున్నారు. తక్కువ రేట్లలో రుచికర భోజనం అందివ్వడమే మా మిలిటరీ హోటల్ లక్ష్యం.

– కుందెన సుధీర్, మిలిటరీ హోటల్ నిర్వాహకుడు

తక్కువ ధరల్లో..



తక్కువ రేట్లలోనే ఎన్నో వెరైటీల్లో నాన్‌వెజ్ కర్రీస్‌తో భోజనం పెడుతున్నారు. హైదరాబాద్ వంటి నగరాల్లో మాదిరిగా సిరిసిల్లలో మంచి నాన్‌వెజ్ హోటల్స్ నిర్వహిస్తున్నారు. దొన్నె చికెన్ బిర్యానీ రూ.70కే అందిస్తున్నారు. మాంసాహార ప్రియులకు పసందైన భోజనమే.

– పొన్నం లక్ష్మణ్‌గౌడ్, కస్టమర్

ఇరవైఐదు రకాల కూరలు



నాన్‌వెజ్ ప్రియుల కోసం 25 రకాల కర్రీలతో వడ్డిస్తున్నాం. రాగిసంకటి, దొన్నె బిర్యానీ మా ప్రత్యేకత. తూకం పద్ధతిలో కర్రీలు అందించడంతో కస్టమర్లకు రీజనేబుల్ రేట్లకే దొరుకుతున్నాయి. కేవలం బిర్యానీ కాకుండా రోటీలు, సాధారణ అన్నంతో అన్ని రకాల నాన్‌వెజ్ కూరలున్నాయి. బ్యాచిలర్స్, ఎంప్లాయీస్ ఎక్కువగా వస్తున్నారు.

– పర్కాల హరీశ్‌గౌడ్, నాన్‌వెజ్ మెస్ నిర్వాహకుడు

నూతన కార్యవర్గాలు

ముదిరాజ్ సంఘం..



ముదిరాజ్ సంఘం నూతన కమిటీ

వీర్నపల్లి: ముదిరాజ్ సంఘం మండలం అధ్యక్షుడిగా సుతారి మల్లయ్య, ఉపాధ్యక్షులుగా దూది రాములు, జజ్జరి చంద్రశేఖర్‌ను శనివారం ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శి పెడుతనపల్లి శేఖర్, కోశాధికారి అబ్బనవేణి తిరుపతి, ముఖ్య సలహాదారు బొజ్జ కనకరాజు, పిట్ల ముత్యం, సభ్యులుగా తాటు అజయ్, పని నరసింగం, నూనె రాజు, అబ్బనవేణి సంతోష్, అబ్బనవేణి దేవయ్య, పని కృష్ణ, కోతి దేవరాజు ఎన్నికయ్యారు. వీర్నపల్లి మాజీ ఉపసర్పంచ్ బోయిని రవి, రాయిని బుగ్గయ్య, మల్లేశం పాల్గొన్నారు.

శ్రీకృష్ణ యాదవ సంఘం..



యాదవ సంఘం నూతన కార్యవర్గం

ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాచర్లగొల్లపల్లిలోని శ్రీ కృష్ణ యాదవ సంఘం నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శాగ శ్రీనివాస్‌యాదవ్, ఉపాధ్యక్షుడు అలివెలి సత్తయ్య, ప్రధాన కార్యదర్శి శాగ లక్ష్మణ్‌యాదవ్, కోశాధికారి పెంజర్ల సత్తయ్య యాదవ్, ముఖ్య సలహాదారులు పెంజర్ల ప్రభుదాస్‌యాదవ్, రాగం దేవదాస్, శాగ మల్లేశం, గాండ్ల శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు.

క్యాషియర్‌గా ముషాహిద్



ఎన్నికైనట్లు సంతకం చేస్తున్న ముషాహిద్

వేములవాడ: వేములవాడ టౌన్ ముస్లిం కమిటీ క్యాషియర్‌గా ముషాహిద్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు అజ్మత్, సయ్యద్ బాబా శనివారం ప్రకటించారు. మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ గడువు ముగిసే సమయానికి ఒకే ఒక్క నామినేషన్ క్యాషియర్‌కు దాఖలు కావడంతో ముషాహిద్ ఎన్నికయ్యాడు. మిగతా కార్యవర్గానికి ఆదివారం విత్‌డ్రాలు ఉన్నాయని, తర్వాత అభ్యర్థుల జాబితా ప్రకటిస్తామని ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఈసందర్భంగా ముషాహిద్‌ను యూత్ కమిటీ సన్మానించింది.

అంగన్‌వాడీల్లో పిల్లల నమోదు పెంచాలి

బోయినపల్లి/రుద్రంగి/కోనరావుపేట: అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల నమోదు శాతం పెంచాలని వేములవాడ ఐసీడీఎస్ ఏసీడీపీవో సుచరిత పేర్కొన్నారు. బోయినపల్లి మండలం వరదవెల్లి కేంద్రంలో శనివారం అమ్మ మాట– అంగన్వాడీ బాటలో భాగంగా చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. యూపీఎస్ హెడ్‌మాస్టర్, సూపర్‌వైజర్ శంకరమ్మ, టీచర్లు వసంత, రమాదేవి, దివ్య విజయ పాల్గొన్నారు. రుద్రంగి మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. కేంద్రంలో చిన్నారులు ఆడుకునేందుకు బొమ్మలు, పుస్తకాలు, ఇంగ్లిష్ అక్షరాల చిత్రపటాలను ప్రదర్శించారు. అలాగే కోనరావుపేట మండల కేంద్రంతోపాటు నిమ్మపల్లి, నిజామాబాద్, కనగర్తి గ్రామాల్లోని సెంటర్లలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీవో శశికళ, హెచ్‌ఎం ఆడెపు రాజేశం, మాజీ ఎంపీటీసీ చారి, సూపర్‌వైజర్ గంగలక్ష్మి, టీచర్లు శారద, నర్మద, పద్మ, అరుణ పాల్గొన్నారు. కనగర్తి, నిజామాబాద్ గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమంలో సూపర్‌వైజర్ కనుకమ్మ, హెచ్‌ఎం నర్సయ్య, దేవేందర్, టీచర్లు నర్మద, శోభ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



కోనరావుపేటలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న అధికారులు

విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు అవసరం

ఎల్లారెడ్డిపేట: అంతర్జాతీయ చెస్ దినోత్సవ సందర్భంగా శనివారం మండలంలోని రాచర్లబొప్పాపూర్ జ్ఞానదీప్ పాఠశాలలో పోటీలు నిర్వహించారు. పోటీల్లో అశ్రిత, రిషిత్ రాణించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మిట్టపల్లి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, విద్యార్థులకు చదువుతో పాటు మానసికోల్లాసానికి క్రీడలు అవసరమన్నారు. అనంతరం పోటీల్లో రాణించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.



పోటీలో తలపడుతున్న విద్యార్థులు

పంచాయతీ కార్యదర్శి సేవలు మరువలేనివి

ముస్తాబాద్: మండలంలోని నామాపూర్ పంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన సౌజన్య బదిలీపై వెళ్లగా, శనివారం ఆమెను పంచాయతీ సిబ్బంది సన్మానించారు. ఆరేళ్లుగా ఉత్తమ సేవలను అందించారన్నారు. కార్యక్రమంలో కారోబార్ నర్సింలు, పిల్లి రాజు, రామస్వామి, గోపాల్, రాజం తదితరులు పాల్గొన్నారు.



బోయినపల్లి: వేడుకలో విద్యార్థులు, ఉపాధ్యాయులు

బోనాల సందడి

బోయినపల్లి/వేములవాడ: బోయినపల్లి మండలం విలాసాగర్ హైస్కూల్ హెచ్‌ఎం బొలగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులు పాఠశాలలో ముందస్తు బోనాల జాతర నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులకు పండుగల విశిష్టత గురించి తెలియజేసేందుకు బోనాల ఉత్సవాలు నిర్వహించినట్లు హెచ్‌ఎం తెలిపారు.



వేములవాడలో.. అలాగే వేములవాడ పట్టణంలోని ఓ ప్రైవేట్ స్కూల్ విద్యార్థులు నెత్తిన బోనాలతో వర్షంలోనూ బద్దిపోచమ్మ గుడికి చేరుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

రాష్ట్రాభివృద్ధిలో భాగం కావాలి

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ: సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమంలో భాగస్వామ్యం కావాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శనివారం వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామానికి చెందిన విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు, బీఆర్‌ఎస్ నాయకులు కాసర్ల అరుణ్ ఆధ్వర్యంలో సుమారు 30 మంది కాంగ్రెస్‌లో చేరారు. వారందరికీ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కాంగ్రెస్ ఇచ్చిన మాటకు కట్టుబడి సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. త్వరలోనే ముంపు గ్రామాల సమస్యలు పరిష్కరిస్తామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం విలువైన సంపదను ఆడంబరాలకు ఇష్టం వచ్చినట్లు ఖర్చు పెట్టారని, మన ప్రజా ప్రభుత్వంలో పైసాపైసా కూడా పెట్టి ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు.



కిష్టంపేటలో మాట్లాడుతున్న విప్ ఆది శ్రీనివాస్

ఆందోళన చెందొద్దు

చందుర్తి: రుణమాఫీకి అర్హులై ఉండి జాబితాల్లో పేర్లు రాని రైతులు ఆందోళన చెందొద్దని, గ్రీవెన్స్ సెల్ ద్వారా అర్జీలు స్వీకరించి మాఫీ చేస్తామని విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం చందుర్తి మండలం కిష్టంపేట గ్రామంలో రైతులతో కలిసి రుణమాఫీ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ, రైతులకు ఏక కాలంలో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్‌కే దక్కిందన్నారు. గతంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి, ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి ఏక కాలంలో రుణమాఫీ చేశారని గుర్తు చేశారు. వేములవాడ నియోజకవర్గ పరిధిలో 11వేలకు పైగా రైతులకు రూ.136 కోట్లు మాఫీ చేయడం జరిగిందన్నారు. తొలి విడత రూ.లక్ష లోపు రుణమాఫీ చేయడం జరిగిందని, ఈ నెలాఖరులోగా రూ.లక్ష నుంచి రూ.1.50లక్షలు మాఫీ చేయనున్నట్లు తెలిపారు. మిగతా రూ.2లక్షల రుణాన్ని ఆగస్టులో మాఫీ చేస్తామని పేర్కొన్నారు. మాజీ జెడ్పీటీసీ నాగం కుమార్, పార్టీ మండల అధ్యక్షుడు చింతపంటి రామస్వామి, ముస్కు ముకుందరెడ్డి, బానాల గంగారెడ్డి, కోమటిరెడ్డి సత్తిరెడ్డి, మ్యాకల గణేశ్, భీంరాజు కనుకరాజు, మోకనపల్లి జలేందర్, కోమటిరెడ్డి నాగిరెడ్డి, పోతుగంటి రఘుపతి, మ్యాదరి లక్ష్మీరాజం, పెద్దోల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గురు పూజోత్సవం



పూర్వ ఆచార్యులు దాశరథిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

వేములవాడఅర్బన్: గురుపౌర్ణమి సందర్భంగా పట్టణంలోని సరస్వతి శిశు మందిర్ హైస్కూల్‌లో శనివారం గురుపూజోత్సవ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు ఉపన్యాసాలు, నాటిక ద్వారా గురువు గొప్పతనాన్ని చాటి చెప్పారు. అనంతరం పూర్వ ఆచార్య చంద్రగిరి దాశరథిని యాజమాన్యం సన్మానించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శిశు మందిర్ పాఠశాలల్లో చదువుకుని ఉన్నతస్థాయిలో ఉన్న కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎమ్మెల్యే హరీశ్ రావును గుర్తు చేశారు. పాఠశాల కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, నమిలిగొండ నరహరి, గంప రమేశ్ తదితరులు ఉన్నారు.

పాఠశాలల్లో తల్లిదండ్రుల సమావేశం

కోనరావుపేట/వీర్నపల్లి: మండలంలోని పలు గ్రామాల పాఠశాలల్లో శనివారం తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. పాఠశాలల అభివృద్ధి గురించి చర్చించారు. విద్యార్థులకు అందిస్తున్న విద్య, వసతుల గురించి తల్లిదండ్రులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే వీర్నపల్లి మండలం గర్జన్‌పల్లి ఉన్నత పాఠశాలలో సమావేశం నిర్వహించారు. పాఠశాలలో పూర్తి స్థాయి బోధన సిబ్బందిని నియమించాలని తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల కొరత వల్ల విద్యార్థులు నష్ట పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్‌చార్జి హెచ్‌ఎం ప్రేమ్‌సాగర్, ఉమారాణి, మంజుల, తల్లిదండ్రులు సత్తవ్వ, భారతవ్వ, పద్మ, నర్సవ్వ తదితరులు పాల్గొన్నారు.



కోనరావుపేట: కనగర్తిలో సమావేశం నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

ట్రాలీ ఆటో అద్దం ధ్వంసం

ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రానికి చెందిన దుబ్బ శ్రీనివాస్ ట్రాలీ ఆటో అద్దంను గుర్తు తెలియని దుండగులు శుక్రవారం రాత్రి ధ్వంసం చేశారు. దీంతో రూ.5 వేల నష్టం వాటిల్లింది. వివరాలు.. రోజులాగానే బాధితుడు సిరిసిల్ల– కామారెడ్డి ప్రధాన రహదారిలోని గౌస్‌బాయి ఇంటి ఎదుట ఆటో పార్కింగ్ చేశాడు. శనివారం ఉదయం వెళ్లి చూసే సరికి ఆటో ముందు భాగంలో అద్దం ధ్వంసం చేశారు. బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

గంభీరావుపేట: మండలంలోని నర్మాలకు చెందిన దండల శ్రీనివాస్ కొద్దిరోజుల క్రితం ప్రమాదవశాత్తు ట్రాక్టర్‌పై నుంచి పడి మృతిచెందాడు. బాధిత కుటుంబాన్ని ఒడ్డెర సంఘం నాయకులు శనివారం పరామర్శించి రూ.6,500 ఆర్థిక సాయం అందించారు. మండల అధ్యక్షుడు పల్లపు లక్ష్మణ్, పిట్ల బాబు, వంశీకృష్ణ, అల్లెపు బాబు, శివరాత్రి అయిలయ్య, గోగుల బాబు, ఇస్సాక్, రాము తదితరులు పాల్గొన్నారు.

మిత్రుడి కుటుంబానికి..

కోనరావుపేట: మండలంలోని కనగర్తి గ్రామానికి చెందిన సగ్గు ప్రకాశ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. 1996–97 బ్యాచ్‌కు చెందిన అతడి స్నేహితులు రూ.15 వేలు బాధిత కుటుంబసభ్యులకు శనివారం అందజేశారు. కోచకంటి హరిశర్మ, మాదం రత్నాకర్, వంగపెల్లి పర్శరాములు, పుట్ట రాజిరెడ్డి తదితరులు ఉన్నారు.